BHARATH SAMACHAR DIGITAL



# నాగన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ తనిఖీ




**భారత్ సమాచార్ నెట్, నిజామాబాద్ :** బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ మచ్కూరి వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లల హాజరు, వారికి అందుతున్న పోషకాహార నాణ్యతను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీస్తూ రికార్డులను తనిఖీ చేశారు.

అనంతరం ఉర్దూ ప్రాథమిక పాఠశాల వసతులను సమీక్షించి, గ్రామ ప్రధాన రహదారిపై దుమ్ము సమస్యను నివారించేందుకు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని చల్లించారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ గ్రామ మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar